# చెప్పుకోండి చూద్దాం!

- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.

1. 'పర్ల్ లేదా గ్వాంగ్డాంగ్'నది ఏ దేశములో ప్రవహిస్తోంది?
2. 'సావిత్రి' ని ఎవరు వ్రాసారు?
3. ' కానరీవాల్ ' ఎక్కడ ఉన్నది?
4. మానవ శరీరములో 'ఫోలిక్ ఆమ్లము' యొక్క అవసరము ఏమిటి?
5. ' మొరాకో' దేశ రాజధాని ఏది?
6. ' క్రిప్టోలజీ (**Cryptology**)' అనేది దేనికి సంబంధించినది?
7. ఒక ఔన్సు ఎన్ని గ్రాములకు సమానము?
8. 'సెలినియం (**Selenium**)' యొక్క సంకేతం (symbol) ఏమిటి?
9. ' నికోలా టెస్లా' ఏ రంగంలో ప్రముఖుడు?
10. ' ఫోబియా (**Phobia**)' అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **సెప్టెంబరు 15**. మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra,**
**12176 Vivacite Walk, Apt. B,**
**Saint Louis, MO 63146.**

**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## పర్వతారోహకులు

*ఇద్దరు పర్వతారోహకులు అనేక వ్యయ-ప్రయాసలకు ఓర్చుకుని, అతి కష్టముమీద పర్వత శిఖరమునకు చేరుకున్నారు.*

*మొదటి వ్యక్తి "అన్నిటికీ సిద్ధపడి, ప్రాణములకు తెగించి, ఎంత శ్రమపడి ఇక్కడికి చేరుకున్నాము కదా! అయినా ఇది మనకు మరచిపోలేని అనుభవం. మనము సాధించినదానికి గుర్తుగా ఇక్కడ ఒక జెండా పాతాలి. ఏదీ జెండా తీస్తావా?" అన్నాడు.*

*రెండవవ్యక్తి ఆశ్చర్యముతో మొదటివానివైపు చూస్తూ, "నువ్వు తెస్తున్నావని అనుకున్నాను. తేలేదా?" అని ప్రశ్నించాడు.*

***ఇద్దరూ రెండు జెండాలను తెచ్చినా నష్టము లేదు, కాని ఏ ఒక్కరూ తేకపోవడం సమంజసము కాదు కదా!***